క్లుప్తంగా

మృత్యుంజయ స్వామి హుండీ లెక్కింపు



నగదు లెక్కిస్తున్న అధికారులు, సిబ్బంది

మధిర: మధిర పట్టణంలోని శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని అధికారుల సమక్షంలో బుధవారం లెక్కించారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆర్.సమత, ఆలయ కార్య నిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్ రావు, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు వంకాయలపాటి నాగేశ్వర రావు సమక్షంలో హుండీ లెక్కించగా రూ.1,49,422 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో అర్చకులు రాయప్రోలు సత్య నారాయణ శర్మ, ఆలయ సిబ్బంది రాధ తదితరులు పాల్గొన్నారు.

అంధులకు విద్యార్థుల చేయూత



విరాళాలు అందజేస్తున్న ఎస్సై రవి

ఏన్కూరు: మండల పరిధిలోని తూతకలింగన్న పేట గుడ్‌న్యూస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అంధులకు రూ.51 వేల విరాళంగా చేశారు. వారం రోజులుగా విద్యార్థులు గ్రామాల్లో విరాళాలు సేకరించి స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమానికి ఎస్సై బాదావత్ రవి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రిటో తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను కలిసిన సుధాకర్

సత్తుపల్లి: హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగను బుధవారం కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ కలిశారు. నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను చర్చించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చింతకాని: మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతురావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, నాయకులు బండి రామారావు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు త్వరగా పూర్తి చేయాలి

ముదిగొండ: మండలంలోని అన్ని పోలింగ్‌స్టేషన్లలో ఓటర్ల నమోదును త్వరగా పూర్తిచేయాలని తహసీల్దార్ టి.రామారావు బీఎల్‌ఓలకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నమోదు ప్రక్రియను రిజిస్టర్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ సూర్యనారాయణ, ఆర్ఐలు ఉషారాణి, వహిదా, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వైరా: మండలంలోని ముసలిమడుగు గ్రామానికి చెందిన దారెల్లి జనిత ఎంబీబీఎస్‌లో సీటు సాధించడంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. లయన్స్‌క్లబ్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ రూ.5,000, లయన్స్‌క్లబ్ వారు రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వర రావు, నాగేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, శ్రీధర్, హరిత, రాంబాబు, నాగేశ్వరరావు, వీరభద్రం, శివన్నారాయణ పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు..



ఆర్థిక సాయం అందజేస్తున్న రాజశేఖర్

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎరుకల కులానికి చెందిన శ్మశాన వాటికలో బోరు నిర్మాణం చేపట్టేందుకు గాను వైరా పట్టణ కాంగ్రెస్ నాయకుడు దార్న రాజశేఖర్ రూ.25,000 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దార్ల శేఖర్, దుగ్గిరాల జాకోబు, ఎలీషా, బాలస్వామి, నాగేశ్వరరావు, బాలస్వామి, సామేలు, ఫ్రాన్సిస్, నవీన్, మహేష్, సురేష్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ ప్లాట్లతో పాట్లు..!

- గుబురుగా పెరిగిన పిచ్చిమొక్కలు
- దోమలు, విష పురుగులకు ఆవాసం
- ఇళ్లలోకి పాములు చేరుతుండడంతో స్థానికుల ఆందోళన



వెంగళరావునగర్‌లో..



ద్వారకాపురి కాలనీలో ఇళ్ల మధ్య ఉన్న గుబురు పొదలు

సత్తుపల్లిటౌన్: గుబురుగా పెరిగిన పిచ్చిమొక్కలు.. ఏపుగా పెరిగిన చెట్లు.. మురుగునీటి కూపాలుగా ఖాళీ ప్లాట్లు ఉండటంతో ప్రజలు దోమలు, విష కీటకాలతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సత్తుపల్లి మున్సిపాల్టీలోని పలు కాలనీలలో ఇళ్ల మధ్యలో ఖాళీ స్థలాలు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అసలే వర్షాకాలం కావటంతో చెత్తాచెదారం.. పిచ్చిమొక్కల మధ్య మురుగునీటి గుంతల్లో దోమలు వృద్ధిచెందటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఖాళీ ప్లాట్ల యజమానులు ఎప్పటికప్పుడు స్థలాలను శుభ్రం చేయకపోవటం వల్ల చెట్లు, పొదలు విపరీతంగా పెరటంతో పాములు, విషకీటకాలకు ఆవాసాలుగా మారాయి. సమీప ఇళ్లల్లోకి వస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురౌతున్నారు. వర్షాలు కురిసినప్పుడు ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు.

కాలనీల్లోనే ఎక్కువ సమస్య...

పట్టణంలోని వెంగళరావునగర్, ద్వారకాపురికాలనీ, అయ్యగారిపేట, హనుమాన్‌నగర్, రాజీవ్‌నగర్, పాలవాడ, బైపాస్‌రోడ్డు, విద్యానగర్‌రోడ్డు, ఎన్టీఆర్ నగర్ తదితర శివారు ప్రాంతాలలో ఎక్కువగా స్థలాల్లో గుబురు పొదలు, మురుగు గుంతలతో ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది. చాలా మంది స్థలాలు కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి వదిలేస్తున్నారు. పట్టణంలోని చాలా కాలనీల్లో ఇలా వేలాదిగా ఖాళీ ప్లాట్లు ఉన్నాయి. ధరలు పెరిగాక విక్రయించేందుకు కొందరు.. ఆర్థికంగా అనుకూలంగా ఉన్నప్పుడు ఇళ్లు నిర్మించుకుందామని మరికొందరు స్థలాలను కొనుగోలు చేసి వదిలేస్తున్నారు. దీంతో ఆయా స్థలాల్లో పెరిగిన పిచ్చిరొట్టలతో దోమలు పెరిగి పగలు, రాత్రి తేడా లేకుండా స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఖాళీ ప్లాట్లలో మురుగు తిష్ట వేయకుండా పిచ్చిమొక్కలతో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ జాగ్రత్తలు పాటిస్తే మేలు..

- ఖాళీ ప్లాట్ల యజమానులు విధిగా చదును చేయించి నీరు నిల్వలేకుండా చూసుకోవాలి.
- కలుపు మొక్కలు, పొదలు ఎప్పటికప్పుడు తొలగించాలి. ప్లాట్లు లోతట్టు ప్రాంతాలలో ఉంటే నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి. భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తా చెదారం, రాళ్లు ఖాళీ స్థలాల్లో ఉంటే పాములు చేరతాయి.
- చెత్తాచెదారం వర్షపు నీటికి కుళ్లికంపుతో దుర్వాసన వస్తుంది. అవి పేరుకుపోకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి.

పాములొస్తున్నాయి..



ఇళ్లు చుట్టూ ఖాళీ స్థలాలు ఉండటం వల్ల గుబురు పొదలు పెరిగాయి. పిచ్చిమొక్కలు ఏపుగా ఉండటం వల్ల దోమల బాధ తట్టుకోలేకపోతున్నాం. పిచ్చిమొక్కల్లో నుంచి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయి. చీకటి పడితే రోడెక్కాలంటేనే భయమేస్తోంది. ఇప్పటికైనా స్థలాలను శుభ్రం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– పి.రామకృష్ణ, సత్తుపల్లి

చర్యలు తీసుకుంటాం..



ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, గుబురు పొదలు లేకుండా శుభ్రం చేయించేందుకు యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. దోమల నివారణ మందును వీధుల్లో విస్తృతంగా పిచికారీ చేయిస్తున్నాం. అన్ని వీధుల్లో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

– కె.సుజాత, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా: తెలంగాణలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధికి సీఎం కేసీఆర్ నిధులు కేటాయిస్తున్నారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. బుధవారం వైరాలోని పాత బస్టాండ్ శ్రీ కోదండ రామాలయం నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

కొణిజర్ల , వైరా మండల పరిధిలోని పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, నాయకులు కట్టా కృష్ణార్జునరావు, ఏలూరి శ్రీనివాసరావు, బోడపోతుల బాబు, బండారు కృష్ణ, బాణోత్ సక్కుబాయి, మద్దెల రవి, వనమా విశ్వేశ్వరరావు, ఇమ్మడి రామారావు, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న మదన్‌లాల్

కారేపల్లి: అందరం కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని మూడోసారి అధికారంలోకి తీసుకొద్దామని ఆ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ పిలుపునిచ్చారు. కారేపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో పార్టీలోని కొందరే రాజకీయ విభేదాలు సృష్టించి తనను ఓడించారన్నారు. అయితే, సింగరేణి మండల ప్రజలు మాత్రం 2వేల ఓట్ల మెజార్టీ అందించారన్నారు. ఇక్కడ మదన్‌లాల్, రాములు నాయక్ మనుషులు వేరు కాదని.. అందరం బీఆర్ఎస్‌లో పనిచేస్తున్నామన్నారు. కాగా, కాంగ్రెస్ అభ్యర్థులమని చెప్పుకుంటున్న వారు డబ్బు సంచులతో ప్రలోభాలు గురి చేసే అవకాశమున్నందున అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.. ఈ సభకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తక్కువ సంఖ్యలో రావడంపై ఆయన ఆరా తీశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్, ఉన్నం వీరేందర్, రావూరి శ్రీనివాస రావు, హన్మకొండ రమేష్, జడల వెంకటేశ్వర్లు, తోటకూరి రాంబాబు, డొంకెన రవీందర్, బానోతు కుమార్, గౌస్‌పాషా, మూడ్ జ్యోతిమోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన తనయ

మధిర: తల్లికి కుమారులు లేకపోవడంతో ఆమె కుమార్తె తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన బుధవారం మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పత్తేపురపు కన్నమ్మ (84) గత నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. ఆమెకు నలుగురు కుమార్తెలు కాగా చిన్న కుమార్తె వెంకట్రావమ్మ తన తల్లికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించి తల్లి రుణం తీర్చుకుంది.

ధరలను నియంత్రించాలి..

సత్తుపల్లిరూరల్: పెంచిన నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సత్తుపల్లి మండలం తాళ్లమడ గ్రామంలో సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్, బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ... పెరుగుతున్న ధరలపై సత్తుపల్లిలో ఈ నెల 11న ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు బాల బుచ్చయ్య, సనందర్‌రావు, జగపతిరావు, వెంకటేశ్వరరావు, రామారావు, పున్నమయ్య, వెంకమ్మ, లక్ష్మీ, మరియమ్మ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

కల్లూరు: బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం తమిళనాడు ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. హిందూ ధర్మంపై తాను చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆందోళన చేశారు. పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, మండలాధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ, ఖమ్మం ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాడుగుల చిన్నికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గుండపనేని అనిల్‌కుమార్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు భీమ్‌రాజ్, తుమ్మలపూడి పెద్ద పుల్లారావు, పానుగంటి కృష్ణ, గుంటక రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

కల్లూరు రూరల్: అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఉబ్బన వెంకటరత్నంను బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, నాయకులు కనగాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యూత్ చేయూత

బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో గత నెల అనారోగ్యంతో మృతి చెందిన అద్దంకి సురేష్ కుటుంబానికి అంబేడ్కర్ యూత్ సభ్యులు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కుక్కల పుల్లయ్య, ఇరుగు నవీన్, జకరయ్య, రాకేష్, మల్లేష్, లక్ష్మయ్య, గణేష్, సందీప్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



అభినందనలు తెలుపుతున్న నాయకులు

బోనకల్: ఈ పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలకా నాగరాజు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా మంద అశోక్, ఉపాధ్యక్షుడిగా మొండితోక వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మరికంటి గంగాధర్, కార్యదర్శిగా శ్రీనివాస్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్న, నాయకులు తాటికొండ వెంకటరత్నం, తోటపల్లి చిన్నసైదులు, నరసింహ, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన



అక్షరాభ్యాసం చేయిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

పెనుబల్లి: పోషణ మాసోత్సవాల్లో భాగంగా పెనుబల్లి, లంకపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించడంతో పాటు గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అలాగే, పోషకాలతో కూడిన వంటకాలను అంగన్‌వాడీ టీచర్లు ప్రదర్శించగా అనంతరం ఐసీడీఎస్ ఏసీడీపీఓ మెహరున్నీసాబేగం మాట్లాడగా సూపర్‌వైజర్లు మహాలక్ష్మి, టీచర్లు బి.కృష్ణకుమారి, ఎస్.లూర్థమ్మ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన నేత్రదానం

పెనుబల్లి: మండలంలోని కారాయిగూడెం గ్రామానికి చెందిన జాలాది రాజమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈమేరకు సప్తపది లయన్స్ క్లబ్ బాధ్యులు అవగాహన కల్పించడంతో ఆమె కుటుంబ సభ్యులు రాజమ్మ నేత్రాలను దానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు పోట్రు వెంకటేశ్వరరావుతో పాటు ఎస్.కే.అబ్దుల్ సలాం, పొన్నగంటి వినాయక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



వైరా: అంగన్‌వాడీలో సామూహిక సీమంతం



సత్తుపల్లిటౌన్: పోషకాహారంపై ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్ మహాలక్ష్మి

వైరా: వైరాలోని బ్రాహ్మణపల్లి–2 అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా బుధవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ శారద శాంతి మాట్లాడుతూ... గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారంపై వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత, ఏసీడీపీఓ ధనమ్మ, సూపర్‌వైజర్ మాలతి, శారద, నాగలక్ష్మి, ఆశా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: ప్రతీ ఒక్కరు పోషకాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి అన్నారు. పట్టణంలోని అయ్యగారిపేటలో పోషకాహార మాసోత్సవాల సందర్భంగా బుధవారం అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు కలిసి పోషకాహారంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వీరకుమారి, కమల, శకుంతల, మంగతాయారు, రాధ, భారతి పాల్గొన్నారు.

వరదకు కొట్టుకుపోయిన డ్రెయినేజీ పుటింగ్



కొట్టుకుపోయిన సైడ్ డ్రెయిన్ పుటింగ్

కొణిజర్ల: ఒక్క వానకే డ్రెయినేజీ అండర్ పుటింగ్ కొట్టుకుపోయిన ఘటన వైరా మున్సిపాలిటీ శివారు గ్రామం కొణిజర్ల మండలం పల్లిపాడులో చోటు చేసుకుంది. పల్లిపాడులోని మూడు వార్డుల్లో ఒక్కో వార్డుకు రూ 1.50 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టారు. కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు నిర్వహించడంతో మంగళ, బుధ వారాల్లో కురిసిన వర్షానికి డ్రెయినేజీ నిర్మాణానికి వేసిన పుటింగ్ అంతా కొట్టుకుపోయింది. నాసిరకం డస్ట్‌తో సిమెంట్ తక్కువ వేసి కడుతున్నారని అధికారులు కనీసం అటువైపు కూడా తిరిగి చూడటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీ నిర్మాణం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు

కృష్ణాష్టమి (శ్రీకృష్ణుడి జన్మదినం)ని విద్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో పాఠశాలకు వచ్చి అలరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు హుషారుగా పాల్గొన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విజేతలైన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



మధిర: శ్రీనిధి పాఠశాలలో ఉట్టి కొడుతున్న చిన్నారి



మధిర: నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్‌లో..



సత్తుపల్లిటౌన్: వీవీ విద్యాలయంలో చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



తల్లాడ: బాలభారతి విద్యాలయంలో..



పెనుబల్లి : లక్ష్య స్కూల్‌లో..

జ్ఞాన సంపదతోనే ఉన్నత స్థాయికి..



మాట్లాడుతున్న డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ రామకిషన్

సత్తుపల్లిరూరల్: విద్యార్థులు జ్ఞానసంపద పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ రాంకిషన్ తెలిపారు. సత్తుపల్లి మండలం గంగారంలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ తరగతులు ఏర్పాటుచేశారు. ఈసమావేశంలో రాంకిషన్ మాట్లాడుతూ తెలివితేటలు, మేధాసంపత్తి అంతర్లీనంగా ఉన్న విద్యార్థులను అధ్యాపకులు తీర్చిదిద్దుతారని.. విద్యార్థి దశలో నేర్చుకోవాలనే ఆసక్తి ఉంటే విజయం సులువవుతుందని తెలిపారు. అనంతరం కళాశాల చైర్మన్, ఎంపీ, డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్‌గా మాట్లాడగా సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్, కళాశాల చీఫ్ కౌన్సిలర్ కే.వీ.జవహర్, వివిధ విభాగాధిపతులు డాక్టర్ కె.మీరాసాహెబ్, ఎస్‌కె.యాకూబ్, పి.శేఖర్‌బాబు, రాంబాబు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలోనీ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జంగా గురునాథారెడ్డి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవ్వగా బుధవారం స్థానిక పాఠశాలలో పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపల్లి సంగిరెడ్డి, పాటి బాలకృష్ణ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడిగా గురునాథరెడ్డి అందించిన సేవలను అభినందించారు. నాయకులు రుద్రపోగు శ్రీను, జీవీఎస్ఎన్‌రెడ్డి, మారపాక బాబురావు, వెల్లంకి నాగరాజు, రాఘవరావు, నాగభూషణ్‌రెడ్డి, చిన్నప్ప, రమేష్, లక్ష్మారెడ్డి, శివ, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సోనియమ్మ సారె పంపిణీ



సారె అందిస్తున్న బాలాజీనాయక్

వైరారూరల్: మండలంలోని గరికపాడు గ్రామంలో బుధవారం కాంగ్రెస్ కిసాన్ ఖేత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ నాయకులు బానోత్ బాలాజీ నాయక్ గడగడపకు సోనియమ్మ సారెను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ బాణోతు పద్మ, సిరిపురం ఎంపీటీసీ మట్టూరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

'రుణమాఫీ'లో గందరగోళం

- మాఫీ అయినట్లు నోటీసు బోర్డులో పేర్లు
- ఖాతాలో డబ్బులు జమకాకపోవడంతో రైతుల ఆందోళన



వ్యవసాయ రుణాలు మాఫీ అయినట్లుగా బ్యాంకు బోర్డులో రైతుల పేర్ల జాబితా

కల్లూరు రూరల్: వ్యవసాయ రుణమాఫీ విషయంలో గందరగోళం నెలకొంది. లక్షలోపు రుణాలు తీసుకున్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతున్నా కొంత మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమకావటం లేదు. రైతులు తీసుకున్న రుణాలకు సంబంధించి నగదు అకౌంట్‌లో జమచేసిన వారి వివరాల లిస్టు కల్లూరులోని ఎస్‌బీఐ బ్యాంచ్‌కు వచ్చింది. ఈ లిస్టులో మాఫీ అయి, డబ్బులు జమ అయిన పేర్లలో అనేకమంది రుణం అకౌంట్లో డబ్బులు జమకాలేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు ఎవరిని సంప్రదించాలో తెలియక రైతుల ఆవేదనకు గురవతున్నారు. ఈ విషయం తమ పరిధిలోనిది కాదని బ్యాంకు సిబ్బంది చెబుతుండగా, వ్యవసాయ అధికారులు కూడా తాము ప్రభుత్వానికి లిస్టు ఇచ్చామని, డబ్బులు జమకాని విషయంలో తమకు సంబంధం లేదంటున్నారు. ఇప్పటికై నా బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.